ఫోక్స్‌వ్యాగన్ గోల్ఫ్ జీటీఐ మాడల్

న్యూఢిల్లీ, మే 27: ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ ఫోక్స్‌వ్యాగన్...దేశీయ మార్కెట్‌కు మరో మాడల్‌ను పరిచయం చేసింది. నూతన గోల్ఫ్ జీటీఐ పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ ధరను రూ.53 లక్షలుగా నిర్ణయించింది. ప్రీమియం విభాగాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నూతన వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఫోక్స్‌వ్యాగన్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ నితిన్ కోహ్లీ తెలిపారు. 12.9 ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, 10.2 ఇంచుల డిజిటల్ కాక్‌పిట్, అన్ని కాలలను కంట్రోల్ చేసుకునే విధంగా టెక్నాలజీ, ఏడు ఎయిర్‌బ్యాగ్‌లు, లెవల్-2 అడాస్‌తో పాటు మరిన్ని ఫీచర్స్‌తో ఈ కారును తీర్చిదిద్దింది. కేవలం 5.9 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ మాడల్ గంటకు 250 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.

ఐటీ రిటర్నుల గడువు పెంపు

సెప్టెంబర్ 15 వరకు పెంచిన సీబీడీటీ

న్యూఢిల్లీ, మే 27: ఆదాయ పన్ను చెల్లింపుదారులకు ఐటీ శాఖ శుభవార్తను అందించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను ఐటీ చెల్లింపులు గడువును సెప్టెంబర్ 15 వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. దీంతో అసెస్‌మెంట్ ఏడాది (ఏవై) 2025-26కిగాను జూలై 31 వరకు ఉన్న గడువును మరో నెల న్నర పెంచినట్టు అయింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సీబీడీటీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. ఐటీఆర్‌లో మార్పులు చోటు చేసుకోవడం, యుటిలిటీ వ్యవస్థ అమలుకు అవసరమైన సమయాన్ని పరిగణనలోకి తీసుకున్న సీబీడీటీ ఐటీ గడువును పొడిగించింది. పన్ను చెల్లింపుదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఐటీ రిటర్నులు దాఖలు చేయడానికి ఐటీ శాఖ నిరంతరంగా కృషి చేస్తున్నదని, దీంట్లోభాగంగానే ఐటీ ఫామ్‌లో పలు మార్పులు చేసింది. ఈ నోటిపై చేసిన ఐటీ ఫామ్‌తో చెల్లింపుదారులు సులభతరంగా, పారదర్శకతను పెంచడం, ఖచ్చితమైన సమాచారం అందించాలనే ఉద్దేశంతో సీబీడీటీ పలు మార్పులు చేసిన విషయం తెలిసిందే. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ జారీ ఆలస్యం కావడమే ఇందుకు కారణమని తెలిపింది. '2025-26 మదింపు సంవత్సరానికిగాను నోటిఫై చేసిన ఐటీఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా టెక్నాలజీని అప్‌డేట్ చేయడానికి సమయం పట్టింది. పన్ను చెల్లింపుదారులు ఎలాంటి అవాంతరాలు లేకుండా రిటర్నులు ఫైల్ చేయడం కోసం ఈ గడువును పెంచినట్టు ఐటీ శాఖ తన ఎక్స్‌లో పేర్కొంది.

రూ.50 లక్షల లోపు ఆదాయం..

రూ.50 లక్షల లోపు ఆదాయం కలిగిన వ్యక్తిగత, హెచ్‌యూఎఫ్‌లు ఫామ్-1, 4తో ఐటీ రిటర్నులు దాఖలు చేయాల్సివుంటుంది. ప్రస్తుతం ఈక్విటీల నుంచి రూ.1.25 లక్షల వరకు దీర్ఘకాలిక మూలధన లాభాలు పొందిన సంస్థలు అటువంటి ఆదాయాన్ని ఐటీఆర్ 1, 4 ఫామ్‌లో చూపించుకోవచ్చును. గతంలో వీరు ఐటీఆర్-2ను దాఖలు చేయాల్సివుండేది. దీంతోపాటు 80సీ, 80జీజీ, ఇతర సెక్షన్ల కింద డిడక్షన్ క్లెయింకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పలు మార్పులు చేసింది. సాధారణంగా, ఐటీఆర్ ఫామ్‌లను ప్రతీ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నోటిఫై చేస్తుండగా, ఈసారి మాత్రం నూతన ఆదాయ పన్ను చట్టం ప్రవేశపెట్టడంతో ఆలస్యమైందని, దీంతో ఐటీ ఫామ్‌లలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయని సీబీడీటీ వర్గాలు పేర్కొన్నాయి.

భారీగా తగ్గిన పుత్తడి

న్యూఢిల్లీ, మే 27: గత నాలుగు రోజులుగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు భారీగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టడంతో దేశీయంగా దిగొచ్చాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.800 దిగొచ్చి రూ.98,500గా నమోదైంది. ఈ విషయాన్ని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.800 దిగొచ్చి రూ.98 వేలుగా నమోదైంది. బంగారంతోపాటు వెండి ధరలు కూడా భారీగా దిగొచ్చాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి రూ.1,370 తగ్గి రూ.99 వేలుగా నమోదైంది. ఔన్స్ గోల్డ్ ధర 45 డాలర్లు కరిగిపోయి 3,296.92 డాలర్లుగా నమోదైంది.

ఎన్ఎండీసీ ఆశాజనకం

న్యూఢిల్లీ, మే 27: ఎన్ఎండీసీ ఆశాజనక ఆర్థిక ఫలితాలు నమోదు చేసుకున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను సంస్థ రూ.1,482 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఇనుప ఖనిజం, పెల్లెట్లు అత్యధికంగా అమ్మకాలు నమోదు చేసుకోవడం వల్లనే లాభాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 9 శాతం ఎగబాకి రూ.7,497.17 కోట్లకు చేరుకున్నది. వీటిలో ఇనుప ఖనిజం అమ్మకంతో రూ.6,350.49 కోట్ల నిధులు సమకూరగా, ఇతర మినరల్స్ విక్రయించడంతో రూ.662 కోట్ల నిధులు సమకూరాయి. రూపాయి ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.1 తుది డివిడెండ్‌ను బోర్డు ప్రతిపాదించింది.

కుప్పకూలాయి..

ముంబై, మే 27: స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. బ్యాంకింగ్, ఐటీ, వాహన రంగ షేర్లలో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో వరుసగా రెండు రోజులుగా పెరుగుతూ వచ్చిన సూచీలు భారీగా నష్టపోయాయి. ఒక దశలో వెయ్యి పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 82 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 624.82 పాయింట్లు కోల్పోయి 81,551.63 వద్ద స్థిరపడింది. 30 సూచీల్లో 25 షేర్లు నష్టపోగా, కేవలం ఐదు సూచీలు లాభపడ్డాయి. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 174.95 పాయింట్లు కోల్పోయి 24,826.20 వద్ద స్థిరపడింది. లాభాల్లో ప్రారంభమైన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాల్లోకి నెట్టాయి. దీంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా కోల్పోయి, చివర్లో భారీ నష్టాలను తగ్గించుకోగలిగాయి. పారిశ్రామి, తయారీ రంగ గణాంకాల విడుదలకుముందు మదుపరులు ముందస్తుగా అమ్మకాలకు మొగ్గుచూపడం సూచీల నష్టాలకు ప్రధాన కారణమని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. బుధవారం పారిశ్రామిక, తయారీ రంగ గణాంకాలతో పాటు ఈ వారం చివర్లో దేశ జీడీపీ గణాంకాలు కూడా విడుదలకానున్నాయి. సూచీల్లో అల్ట్రాటెక్ సిమెంట్ గరిష్ఠంగా 2.21 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు ఐటీసీ 2 శాతం, టాటా మోటర్స్, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్, మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్‌లు నష్టపోయాయి.

బీఎస్ఎన్ఎల్ లాభం 280 కోట్లు

న్యూఢిల్లీ, మే 27: ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ మరోసారి లాభాల్లోకి వచ్చింది. వరుసగా రెండోసారి మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.280 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో సంస్థ రూ.849 కోట్ల నష్టాన్ని నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. 18 ఏండ్ల తర్వాత వరుస త్రైమాసికాల్లో లాభాలను ప్రకటించడం ఇదే తొలిసారని కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాధిత్యా సింధియా తెలిపారు. 2007 తర్వాత వరుస త్రైమాసికల్లో లాభాలను నమోదు చేసుకోవడం విశేషమన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలోనూ సంస్థ రూ.262 కోట్ల లాభాన్ని గడించిన విషయం తెలిసిందే. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడం, ప్రభుత్వ సహాయ సహకారాలు అందించడం వల్లనే లాభాల్లోకి రాగలిగామని బీఎస్ఎన్ఎల్ సీఎండీ ఏ రాబర్ట్ జే రవి తెలిపారు.

ఎల్ఐసీ లాభం 19,013 కోట్లు

క్యూ4లో 38 శాతం పెరిగిన ప్రాఫిట్

న్యూఢిల్లీ, మే 27: దేశీయ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) అంచనాలకుమించి రాణించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను సంస్థ రూ.19,013 కోట్ల నికర లాభాన్ని గడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.13,763 కోట్లతో పోలిస్తే 38 శాతం వృద్ధిని కనబరిచినట్టు పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2,50,923 కోట్ల నుంచి రూ.2,41,625 కోట్లకు తగ్గింది. దీంట్లో తొలి-ఏడాది ప్రీమియం వసూళ్లు రూ.13,810 కోట్ల నుంచి రూ.11,069 కోట్లకు తగ్గినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. అలాగే రెన్యూవబుల్ ప్రీమియం వసూళ్లు రూ.77,368 కోట్ల నుంచి రూ.79,138 కోట్లకు పెరిగాయి. మరోవైపు, గడిచిన ఆర్థిక సంవత్సరం మొత్తానికి రూ.8,84,148 కోట్ల ఆదాయంపై రూ.48,151 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా మంగళవారం సమావేశమైన కంపెనీ బోర్డు..ప్రతి షేరుకు రూ.12 తుది డివిడెండ్‌ను అందిస్తున్నట్టు ప్రకటించింది. అలాగే పాలసీహోల్డర్లకు రూ.56,190 కోట్ల బోనస్ చెల్లింపులు జరపనున్నట్టు పేర్కొంది.

ఈ సందర్భంగా ఎల్ఐసీ ఎండీ, సీఈవో సిద్దార్థ మెహంతీ మాట్లాడుతూ.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సవాళ్లు ఉన్నప్పటికీ వృద్ధిని నమోదు చేసుకున్నట్టు, తొలి ఆరు నెలల్లో ఆశాజనక పనితీరు కనబరిచినట్టు చెప్పారు. పలు ఉత్పత్తులను మళ్లీ విడుదల చేయడం కలిసొచ్చిందన్నారు. హెల్త్ కేర్ రంగంలోకి అడుగుపెట్టడంలో భాగంగా వాటా కొనుగోలుపై ఆయన స్పందిస్తూ..ప్రస్తుతం ఇది చర్చల దశలో ఉన్నదని, వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో బోర్డు నిర్ణయం తీసుకుంటుందన్నారు.

విదేశీ పెట్టుబడులు డౌన్

జనవరి-మార్చి మధ్యకాలంలో 24 శాతం తగ్గుదల

న్యూఢిల్లీ, మే 27: విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆకట్టుకోవడంలో కేంద్రం పూర్తిగా విఫలమవుతున్నది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఏడాది ప్రాతిపదికన 24.5 శాతం తగ్గి 9.34 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. 2023-24 ఏడాది ఇదే త్రైమాసికంలో భారత్‌లోకి 12.38 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి. అంతర్జాతీయ దేశాల ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో దేశీయంగా పెట్టుబడులు పెట్టడానికి విదేశీ ఇన్వెస్టర్లు వెనుకంజవేస్తున్నారు. కానీ, 2024-25 ఆర్థిక సంవత్సం మొత్తానికి ఎఫ్‌డీఐలు 13 శాతం పెరిగి 50 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. సింగపూర్ నుంచి అత్యధికంగా 14.94 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు రాగా, మారిషస్ నుంచి 3.73 బిలియన్ డాలర్లు, అమెరికా నుంచి 5.45 బిలియన్ డాలర్లు, నెదర్లాండ్స్ నుంచి 4.62 బిలియన్ డాలర్లు, యూఏఈ నుంచి 3.12 బిలియన్ డాలర్లు, జపాన్ నుంచి 2.47 బిలియన్ డాలర్లు, బ్రిటన్ నుంచి 795 మిలియన్ డాలర్లు, జర్మనీ నుంచి 469 మిలియన్ డాలర్ల మేర ఎఫ్‌డీఐలు వచ్చాయి. మొత్తం ఎఫ్‌డీఐల్లో సింగపూర్ వాటా 30 శాతంగా ఉండగా, మారిషస్ వాటా 17 శాతం, అమెరికా వాటా 11 శాతంగా ఉన్నది. ట్రేడింగ్, టెలికాం, ఆటో, నాన్-కన్వెన్షనల్ ఎనర్జీ, కెమికల్స్ రంగాల్లోకి పెట్టుబడులు వచ్చాయి.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండర్ కోరుతూ ప్రకటన PUB/0609

దిగువ తెలిపిన పనుల కొరకు PCE/ దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్ కోరుతున్నారు.

NIT No.: GM-W-SC-USFD-25-26-01, పని పేరు: కాంట్రాక్టర్స్ USFD మెషీన్‌తో పేర్కొనబడిన మరియు ఆదేశించిన విధంగా తప్పిదాలను మార్క్ చేయుట, రోజువారి నివేదికలను దాఖలు చేయుట మరియు బ్యాకప్ డేటాను స్టోర్ చేయుట, ఇబీవలె కరెక్షన్ స్లిప్స్ మరియు సంబంధిత సూచనలతో ''రైల్స్ మరియు వెల్డ్స్ అల్ట్రాసోనిక్ టెస్టింగ్ కొరకు USFD మ్యానువల్ & స్పెసిఫికేషన్స్'' IR's ప్రావిజన్ల ప్రకారం ట్రాఫిక్ కండిషన్స్ క్రింద NBC (నీడ్ బేస్డ్ కాన్సెప్ట్) పద్ధతి ద్వారా అన్ని రకాల రైల్స్ స్క్రాబ్డ్ రైల్ టెస్టింగ్ మరియు రన్నింగ్ రైల్స్ మరియు వెల్డ్స్ (ఫ్లాంజ్ టెస్టింగ్ మినహా) USFD టెస్టింగ్ ద్వారా చేపట్టుట, లెవల్ క్రాసింగ్స్, లీడ్ పోర్షన్ ఆఫ్ పాయింట్స్ మరియు క్రాసింగ్స్ తో సహా. (SRT/DRT మెషీన్ కనీసం 9 ప్రోబ్‌లు ఉండవలెను (బోల్ట్ హోల్ క్రాక్స్ డిటెక్టింగ్ కొరకు 37 డిగ్రీ ఫార్వర్డ్/ బ్యాక్‌వర్డ్‌తో సహా).

అంచనా వ్యయం/ EMD/TDC/ముగింపు తేది మరియు సమయం: ప్రకటిత టెండర్ విలువ: రూ.6,79,22,280/-, **EMD:** రూ.4,89,600/- **టెండర్ ముగింపు తేది మరియు సమయం:** 17.06.2025న 15.00 గం.కు

టెండర్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరాలను http://ireps.gov.in నుండి పొందవచ్చును. ఏదేని సవరణ వెబ్‌సైట్ http://ireps.gov.in లో మాత్రమే ఆన్‌లైన్ జారీచేయబడును.

ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్, సికింద్రాబాద్

టెండరు నోటీసు నం. 12-HRD-25-26-Sr.DEE-M-HYB PUB/0610

దిగువ టెండర్లు ముగింపు **తేది: 19-06-2025న 15.00** గంటలకు సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న **సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ మెయింటెనెన్స్/ హైదరాబాద్** వారు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్ / రివైజ్డ్ బిడ్లను ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయ గలుగుతారు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏదేని అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించినప్పటికీ తిరస్కరించబడుతుంది.

టెండర్ నెం.12-HRD-25-26-Sr.DEE-M-HYB పని వివరణ: హైదరాబాద్ డివిజన్: IRISET క్యాంపస్‌లో సూపర్‌వైజర్స్ హాస్టల్ 1, 2 మరియు 3 స్థాయిపెంపుదల- విద్యుత్ ఏర్పాట్లు. **సుమారు వ్యయం:** రూ.59,86,690/-, **బయానా:** రూ.1,19,700/- **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **ముగింపు తేది:** 19.06.2025 **వెబ్‌సైట్ వివరాలు:** www.ireps.gov.in. **టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డ్ ప్రదేశం: సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ మెయింటెనెన్స్/ హైదరాబాద్,** హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071 వారి కార్యాలయం.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, హైదరాబాద్

ఓపెన్ ఇ-టెండర్ నోటీస్ నం.: B/E.EGS/05/2025-26, తేది: 26.05.2025 PUB/0611

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు భారత రాష్ట్రపతి తరపున దిగువ తెలిపిన తేదీన 15.00 గం.వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నోటీస్ నెం. B/E.29/I/EGS/09/25-26, తేది: 26.05.2025, పని పేరు: BZA డివిజన్: 1) BZA డివిజన్‌లో IR-NIYANTRAC పోర్టల్ (ఫేజ్ II)తో ఇంటిగ్రేట్ మరియు ప్లాట్‌ఫామ్స్, స్ట్రీట్ లైటింగ్ సర్క్యూట్స్, లిఫ్టులు మరియు ఎస్కలేటర్స్‌పై ఆటోమేషన్ ఆఫ్ పంప్స్, 30-70 లైటింగ్‌తో సహా పంపులు కంట్రోల్స్ మరియు వెబ్ బేస్డ్ మానిటరింగ్ (IoT) ఏర్పాటు చేయుట. **పూర్తి చేయుకాలం:** 6 నెలలు, **టెండర్ విలువ:** రూ.7,50,91,838.73, **బయానా/బిడ్ సెక్యూరిటీ:** రూ.5,25,500, **టెండర్ డాక్యుమెంట్ ధర:** లేదు, **ముగింపు తేది:** 18.06.2025.

1) కాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/ సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్: **www.ireps.gov.in** దర్శించవల్సిందిగా సూచించబడుతున్నారు.

డివిజినల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ

టెండరు నోటీసు నం. NED/E-04/2025-26 తేది: 27.05.2025 PUB/0612

దిగువ ఇ-టెండర్ల కొరకు www.ireps.gov.in వద్ద ఆఫర్లు కోరబడుతున్నవి.

టెండర్ నెం.: **NED/E-04/2025-26,** పని పేరు: నాందేడ్ డివిజన్‌లో మీడియం మరియు మేజర్ స్టేషన్ల వద్ద ప్లాట్‌ఫామ్స్‌పై చార్జింగ్ సౌకర్యాలు ఏర్పాటుచేయుట. **సుమారు వ్యయం:** రూ. 1,16,18,866/- **బిడ్ సెక్యూరిటీ:** రూ. 2,08,100/- **ఆఫరు చెల్లుబాటు:** 60 రోజులు, **పూర్తిచేయు కాలం:** 9 నెలలు. **లభ్యత:** నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద **www.ireps.gov.in. ముగింపు తేది మరియు సమయం:** 17.06.2025న 15.00 గం.

టెండరు డాక్యుమెంట్, అర్హతా ప్రమాణాల వివరాలు, ప్రత్యేక నిబంధనలు మొ. వాటి కొరకు పైన తెలిపిన మా వెబ్‌సైట్ రిఫర్ చేయండి. ఆఫరు దాఖలు చేయుటకు ముందు ఆన్‌లైన్‌లో ఏదైనా సవరణ ప్రచురితమయ్యాదా అని చూడవలసిందిగా సూచించడమైనది.

డివిజినల్ రైల్వే మేనేజర్ (Elec), నాందేడ్ A0754

తుదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి.

దశ, దిశ లేని ఉద్యానశాఖ

- పేరుకు అంతా గెజిటెడ్ అధికారులు
- కూర్చునేందుకు ఆఫీసులే కరువు
- కిందిస్థాయి సిబ్బందిలేక ఇక్కట్లు

హైదరాబాద్, మే 27 (నమస్తేతెలంగాణ): రాష్ట్రంలో ఉద్యానవన శాఖ దశ, దిశ లేకుండా కొనసాగుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో ఉద్యానవన శాఖను బలోపేతం చేస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కూరగాయల క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం.. ఆ దిశగా కార్యాచరణను రూపొందించడంలో విఫలమైందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యానవన శాఖ అధికారులు 153 మంది ఉన్నారు. కానీ వీరికి క్షేత్రస్థాయిలో కార్యాలయం లేదు. ఒక్కొక్క అధికారి 3 నుంచి 10 మండలాలకు బాధ్యతలు నిర్వహిస్తారు. కానీ వీరికి ఏ మండలంలో కేరాఫ్ అడ్రస్ లేదు. కనీసం ఒక టేబుల్ ఉండదు, సహాయకుడిగా అటెండర్ కూడా లేడు. కానీ ఉద్యోగరీత్యా పనిచేసిన మండలాల్లోని ఉద్యానవనానికి సంబంధించిన ప్రతి ఫైల్ మీద సంతకం పెట్టాల్సిందే. విధుల్లో భాగంగా రోడ్డుపైన, వాహనాలపై, బస్టాండ్‌లో ఉండే బళ్లాలను ఆధారం చేసుకొని సంతకాలు పెట్టాల్సిన దుస్థితి ఉన్నదని ఉద్యానవన శాఖ అధికారులు వాపోతున్నారు. కేవలం జిల్లా స్థాయిలో జిల్లా ఉద్యానవన అధికారికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే ఆఫీస్ వసతి ఉన్నది. ఉద్యాన పంటలను విస్తరించేందుకు వీలుగా ప్రతి హార్టికల్చర్ ఆఫీసర్‌కి క్షేత్రస్థాయిలో కార్యాలయం వసతి కల్పించి, ఒక టేబుల్, ఒక బీరువా అయినా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఉద్యానవన శాఖ అధికారుల డిమాండ్లు ఇవే..

- ఉద్యానవన శాఖ అధికారి విధులు నిర్వహిస్తున్న మండల్లాల్లో ఒక మండలాన్ని నోడల్ పాయింట్‌గా గుర్తించాలి. ఒక ఆఫీస్, ఒక కంప్యూటర్ అసిస్టెంట్, స్టాఫ్ ఉండాలి. అలా అయితేనే రైతులకు నిరంతరం నిజమైన సేవలు అందుతాయి.
- అగ్రికల్చర్ ఆఫీసర్లకు ఎలా అయితే సీడ్, ఫర్టిలైజర్, పెస్టిసైడ్ చట్టంలో అధికారాలు, బాధ్యతలు ఉన్నాయో, హార్టికల్చర్ అధికారులకు హార్టికల్చర్ పంటలన్నింటిపై పూర్తి స్థాయి అధికారాలు కల్పించాలి. తక్షణమే విత్తన, ఎరువులు, రసాయనాల కల్తీలను నిర్మూలించాలి.
- ఒక మండలంలో పనిచేసే ఎంపీడీవో, తహసీల్దార్ ఇతర అధికారులకు ఇచ్చే విధంగా వెహికిల్ అలవెన్స్‌లను నియోజకవర్గం మొత్తం తిరుగుతూ విధులు నిర్వహిస్తున్న హార్టికల్చర్ ఆఫీసర్లకు అందించాలి.

మందకృష్ణకు పద్మశ్రీ ప్రదానం

- రెండో విడత 68 మందికి పద్మ పురస్కారాలు అందజేసిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ, మే 27: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతులమీదుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవంలో సినీ నటి శోభన, కన్నడ నటుడు అనంత్ నాగ్.. పద్మ భూషణ్ అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన మొత్తం 68 మంది ప్రముఖులు రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులను స్వీకరించారు. మాజీ సీజేఐ జగదీశ్ సింగ్ ఖేహర్, కింగ్ జార్జ్ మెడికల్ వర్సిటీ వీసీ నిత్యానంద్ తదితరులు పురస్కారాలను అందుకున్నవారిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వీ రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ పద్మశ్రీ అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, హోం మంత్రి అమిత్ షా తదితరులు హాజరయ్యారు.

స్టీల్ హింజ్స్ ఫ్యాక్టరీలో బీఐఎస్ సోదాలు

- నకిలీ ఐఎస్ఐ ఉత్పత్తులు జప్తు

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): నకిలీ ఐఎస్ఐ ముద్రలతో ఉత్పత్తులు తయారు చేస్తున్న ఓ పరిశ్రమలో భారతీయ ప్రమాణాల బ్యూరో(బీఐఎస్) అధికారులు సోదాలు నిర్వహించారు. మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఈ సోదాలు జరిగాయి. నకిలీ ఐఎస్ఐ ముద్రలతో ఇంటి తలుపులకు వాడే స్టీల్ హింజ్స్ తయారు చేస్తూ మార్కెట్‌కు సరఫరా చేస్తున్నారన్న సమాచారంతో అధికారులు సోదాలు నిర్వహించారు. ఉత్పత్తులతో పాటు నకిలీ ఐఎస్ఐ ముద్రలు ఉన్న ప్యాకింగ్ లేబుల్ అట్టలనూ సీజ్ చేసినట్టు బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ తెలిపారు.

కర్ణాటకలో ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు

బెంగళూరు, మే 27: కర్ణాటకకు చెందిన ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు పడింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లో పాలు పంచుకున్నారన్న కారణంతో ఎస్‌టీ సోమశేఖర్, ఏ శివరామ్ హెబ్బార్‌లను పార్టీ నుంచి ఆరేండ్లపాటు బహిష్కరిస్తున్నట్టు రాష్ట్ర బీజేపీ చీఫ్ విజయేంద్ర వెల్లడించారు. యశ్వంత్‌పూర్, యల్లాపూర్ అసెంబ్లీ స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సోమశేఖర్, శివరామ్ హెబ్బార్ గతంలో కాంగ్రెస్‌లో ఉండేవారు. 2019లో కాంగ్రెస్-జేడీఎస్ ప్రభుత్వాన్ని కూల్చి,బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకావటంలో కీలక భూమిక వహించారు. బీజేపీ టికెట్‌పై 2023లో గెలుపొందారు. ఇటీవల రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేశారని అధిష్ఠానం షోకాజ్ నోటీసిచ్చింది.

హైటెక్ సిటీతో హైదరాబాద్‌లో ఐటీ

- మహానాడులో ఏపీ సీఎం చంద్రబాబు

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): నాడు హైటెక్ సిటీతో హైదరాబాద్‌లో ఐటీ ప్రారంభించానని.. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ ద్వారా కృత్రిమ మేధ(ఏఐ)కి ప్రాధాన్యత ఇచ్చి తెలుగు జాతిని ముందుకు నడిపిస్తానని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఏపీలోని కడప శివారు చెర్లోపల్లిలో టీడీపీ మహానాడులో ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీలో చూసినా టీడీపీ వర్సిటీ విద్యార్థులే